ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 29.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో అమ్మవారు సారలమ్మ పవిత్ర గద్దెల వద్దకు విచ్చేయడంతో జాతరలోని ప్రధాన కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి.

2. కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, జువాల్ ఓరం ఈ ఉదయం మేడారం చేరుకుని సమ్మక్క, సారలమ్మ లకు ప్రత్యేక పూజలు చేశారు.

3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ను సందర్శించి తెలంగాణ రైజింగ్ లో భాగస్వాములు కావాలని విద్యార్థులను కోరారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండవ రోజు కొనసాగుతోంది.

**MEDARAM JATARA**

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన చారిత్రాత్మక మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరలో తొలి కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. నిన్న రాత్రి అమ్మవారు సారలమ్మ పవిత్ర గద్దెల వద్దకు విచ్చేయడంతో జాతరలోని ప్రధాన కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి.

ఆధ్యాత్మిక శోభతో, సాంప్రదాయ ఆచారాల నడుమ, అమ్మవారిని కన్నెపల్లి నుండి మేడారానికి తీసుకువచ్చారు. ఆదివాసీ ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి కన్నెపల్లి నుంచి సారలమ్మను, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజు ప్రతిరూపాలను కాలి నడకన తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టించారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ సారలమ్మకు స్వాగతం పలికారు. కాగా, ఈరోజు రెండవ రోజు మహాజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సాయంత్రం సమ్మక్క వనం నుండి జనం మధ్యకు రానుంది.

NSD

**మేడారం – కేంద్ర మంత్రులు**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువాల్ ఓరం ఈ ఉదయం మేడారం సమ్మక్క,సారలమ్మ ఆలయానికి చేరుకున్నారు. వారికి రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ దివాకర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు నిలువెత్తు బంగారంతో కేంద్ర మంత్రులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద దేశ వ్యాప్తంగా 20 వేల గ్రామాల్లో 24 వేల కోట్ల రూపాయల నిధులతో గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

బైట్ ... కిషన్ రెడ్డి

అలాగే రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చేస్తామని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువాల్ ఓరమ్ అన్నారు.

బైట్ ... ఓరమ్

**PTC, Mulugu Dist**

రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన కొనసాగుతోంది. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ విద్యార్థుల ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లిన ముఖ్యమంత్రి విద్యార్థులతో ముచ్చటించారు. వివిధ అంశాలపై వారితో చర్చించారు. తెలంగాణ రైజింగ్ లో భాగస్వాములు కావాలని విద్యార్థులను రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, తెలంగాణలో అవకాశాలు, బలాలను ప్రపంచానికి చెప్పాలన్నారు. హైదరాబాద్ ప్రసిద్ధిని చాటే బ్రాండ్ అంబాసిడర్లుగా ఉండాలని ముఖ్యమంత్రి విద్యార్థులను కోరారు.

డెస్క్

**ఆసిఫాబాద్**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ల ప్రక్రియ నిన్న ప్రారంభమైంది. ఆసిఫాబాద్ లో మొత్తం 20 వార్డులు ఉండగా రెండు వార్డులకు ఒకటి చొప్పున 10 నామినేషన్ కేంద్రాలను, కాగజ్ నగర్ లో 30 వార్డులకు గాను 15 నామినేషన్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈనెల 30 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండగా మొదటి రోజు ఆసిఫాబాద్ లో 5 నామినేషన్లు, కాగజ్ నగర్ లో 5 నామినేషన్లు వచ్చాయి. ఆసిఫాబాద్ పురపాలక సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు దేవేందర్, జిల్లా ఎన్నికల పరిశీలకుడు అబ్దుల్ నదీమ్ తో కలిసి పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

పిటిసి, ఆసిఫాబాద్

**మేడ్చల్-మల్కాజిగిరి**

పురపాలక ఎన్నికల సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల ఏర్పాట్లు సజావుగా సాగేలా కట్టుదిట్ట చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. జిల్లాలోని ఆలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్

మున్సిపాలిటీలలో ఎన్నికల ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి, వ్యయ పరిశీలకులు సునయన చౌహాన్లతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు

పిటిసి, మల్కాజిగిరి

**నామినేషన్లు – భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాద్రి **కొత్తగూడెం** జిల్లాలో పురపాలక ఎన్నికల కోసం నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. తొలి రోజు 7 నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్లోని 60 డివిజన్లకు 3 నామినేషన్లు, అశ్వారావుపేట మున్సిపాలిటీ 22 వార్డులకు 3 నామినేషన్లు, ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డులకు 1 నామినేషన్ నమోదు అయ్యాయని చెప్పారు. రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగుతోందని కలెక్టర్ వివరించారు.

PTC-B. KGM

MBNR, కలెక్టర్

మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి వెల్లడించారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో మహబూబ్ నగర్ తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలలో మొత్తం 320 పోలింగ్ స్టేషనులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మూడు మున్సిపాలిటీలలో రెండు లక్షల ఇరువై వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు.

పిటిసి, మహబూబ్ నగర్

కామారెడ్డి కలెక్టర్

ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలను కించపరచడం, మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో గుమికూడటం, నినాదాలు, ర్యాలీలు చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అక్కడ విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు.

PTC - కామారెడ్డి

సిరిసిల్ల జిల్లా కలెక్టర్

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... కరపత్రాలపై ప్రింట్ చేసిన వారి వివరాలు ఉండాలన్నారు. ప్రైవేట్ ఆస్తులపై ప్రచార వివరాలు రాస్తే సంబంధిత ఇంటి యజమాని అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి రాతలు రాయవద్దని కలెక్టర్ సూచించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**మహేష్ కుమార్ గౌడ్**

రైతు వ్యతిరేక చట్టాల మాదిరి MGNREGS లో గాంధీ పేరు తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిన్న రాత్రి కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, ముంజంపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ

పేరును తొలగించడాన్ని నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసి మాజీ అధ్యక్షులు వి. హనుమంత రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పిటిసి, కరీంనగర్

పులి సంచారం

పులి సంచారం నేపథ్యంలో అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎల్లారెడ్డిపేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దేవుని గుట్ట అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నందున స్థానిక ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాట్లాడుతూ...

బైట్ ... ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, శ్రీకాంత్

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**వేములవాడ ఈవో**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ నెలరోజుల ఆదాయం 10 కోట్ల 17 లక్షల రూపాయలు సమకూరిందని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ఇందులో ఆలయ హుండీ ద్వారా 3 కోట్ల 8 లక్షలు, కోడె టికెట్ల ద్వారా 3 కోట్ల 8 లక్షలు, ప్రసాదం ద్వారా 1.48 కోట్ల రూపాయలు భక్తుల దర్శనం, కల్యాణం టికెట్లు, నిత్యపూజలు, ధర్మశాలలు, అభి షేకాలు, శీఘ్ర దర్శనాల ద్వారా 1.30 కోట్లు , ఇతర అర్చన టికెట్ల ద్వారా 1.23 కోట్లు కలిసి మొత్తం 10 కోట్ల 17 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని ఈవో రమాదేవి తెలిపారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా